క్లుప్తంగా

రూ.20.8లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు



గండేపల్లి(కంచికచర్ల): మండలంలోని గండేపల్లిలో రూ.20.80లక్షలతో వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్మించారు. ఈ హెల్త్ క్లీనిక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ మంగళవారం ప్రారంభిస్తారని సర్పంచి బొక్కా రవికుమార్ తెలిపారు. సొసైటీలో కార్యాలయంలో క్యాష్ కౌంటర్‌కు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రారంభిస్తారని సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి తెలిపారు.

బీమా నగదు అందజేత



కంచికచర్ల : మండలంలోని గండేపల్లిలో నెమలపురి అంజయ్య(40) శనివారం అనారోగ్యంతో మృతిచెందగా, వైఎస్సార్ బీమా పథకం కింద మట్టిఖర్చుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10వేలను బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా సర్పంచి బొక్కా రవికుమార్ మాట్లాడుతూ మిగిలిన రూ.90వేలను త్వరలోనే అంజయ్య కుటుంబానికి అందజేస్తామని తెలిపారు. సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఉపసర్పంచి బెల్లంకొండ వెంకట సుబ్బారావు, కార్యదర్శి రత్నాకర్, వెల్ఫేర్‌అసిస్టెంట్ నాని, వలంటీర్ పాల్గొన్నారు.

పేదల కోసమే పథకాలు

చందర్లపాడు(నందిగామ టౌన్):రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కోసమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం రామన్నపేటలో సోమవారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు అల ప్రభు, బత్తిన వెంకటేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, కన్నెకంటి సజ్జనరావు, కర్ల తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

స్పందనలో 14 అర్జీలు

నందిగామ: స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఎ.రవీంద్రరావు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 14 అర్జీలు అందాయి. అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆర్డీవో తెలిపారు.

వీరులపాడు మండలంలో..

జుజ్జూరు(వీరులపాడు): స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఆరు అర్జీలు అందినట్లు తహశీల్దార్ రాజకిషోర్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ ఆంజనేయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

పెద్దాపురం(వీరులపాడు): అంగనవాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి సూచించారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆమె పరిశీలించారు. సర్పంచి నిప్పులపల్లి శాంతమ్మ, ఉప సర్పంచి బవిరిశెట్టి లక్ష్మి, ఆవుల ప్రసాద్, కోటేరు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

నందిగామలో మునుపెన్నడూలేని అభివృద్ధి



నందిగామలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు..

నందిగామ టౌన్: మూడు దశాబ్దాల కాలంలో నందిగామ నియోజకవర్గంలో టీడీపీ చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో 58నెలల కాలంలో చేసి చూపించామని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తెలిపారు. నందిగామ పట్టణంలోని 15,16,19,20 వార్డుల్లో రూ.81లక్షలతో నిర్మించనున్న సిమెంటురోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. 17,18వార్డుల్లో రూ.20లక్షలతో నిర్మించిన సిమెంట్‌రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఆయా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని వివరించారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మీ, వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, కమిషనర్ హేమమాలిని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, పారుపల్లి హరిబాబు, ఓర్సు జ్వాలా, అచ్చి శ్రీకర్, బాపట్ల సాంబయ్య, బండారు గంగమ్మ, మందా మరియమ్మ, కరి రవీంద్ర, షేక్ యాకుబ్ అలీ, వీసం దుర్గారావు, బండారు వెంకట్రావ్, శేషు పాల్గొన్నారు.

మహిళలకు ఇళ్లపట్టాల పంపిణీ..

నందిగామ టౌన్:నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సొంతింటి కల సాకారం చేశారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఇళ్లపట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను సోమవారం ఆయన అబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ దేశచరిత్రలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు అందించి, ఆస్థలాలను రిజిస్ట్రేషన చేసి ఇస్తున్నారని కొనియాడారు. నందిగామ పట్టణంలోని 1600 మందికి, మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన 2300 మందికి ఇళ్ల స్థలాలు, రిజిస్ట్రేషన్ పట్టాలు అందించినట్లు వివరించారు. ఆర్డీవో రవీంద్రరావు, ఎంపీపీ ఆకుల రంగా, వైస్‌ఎంపీపీ అన్నం పిచ్చయ్య, నాయకులు దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు, గుడివాడ సాంబశివరావు, స్టాలిన్, బాపట్ల సాంబయ్య, మాడుగుల మనోహర్, షేక్ కరీం, షేక్ యాకుబ్ అలీ, ఐలపోగు రామయ్య పాల్గొన్నారు.

31లక్షల ఇళ్లస్థలాలు ఇచ్చిన ఘనత జగనన్నదే

విప్ ఉదయభాను



ఇంటి పట్టాలను అందజేస్తున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏరాష్ట్రంలో లేనివిధంగా మనరాష్ట్రంలో 31లక్షల మందికి ఇళ్లస్థలాలను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జగ్గయ్యపేట, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కొనియాడారు. నవరత్నాలు–పేదలందరికి ఇళ్ల కార్యక్రమంలో భాగంగా స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పట్టణంలోని బలుసుపాడురోడ్‌లో ఎల్‌పీ–3లోని 1470మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్లపట్టాలను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఎల్‌పీ–1, ఎల్‌పీ–2లో జగనన్న కాలనీలో గృహాలు నిర్మించున్న 724మందికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ ఆనాడు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో జగ్గయ్యపేట పట్టణంలోని ధనంబోడు కాలనీలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఎక్కడా లేనివిధంగా ఒకేచోట 1500మందికి స్థలాలు ఇచ్చి గృహాలను నిర్మించామని తెలిపారు. అలాగే వైఎస్సార్ తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా నేడు జగ్గయ్యపేటలో 2194 మందికి ఇళ్లపట్టాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కేడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ హఫీజున్నీసా ఫిరోజ్, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి, కౌన్సిలర్లు నూకల సాంబ, వట్టెం మనోహర్, పాకలపాటి సుందరమ్మ, పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి బద్దూనాయక్, సచివాలయ కన్వీనర్ గింజుపల్లి కృష్ణ, హౌసింగ్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

ముక్త్యాలలో 41పట్టాలు పంపిణీ..

ముక్త్యాల(జగ్గయ్యపేట): నవరత్నాలు–పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో బాగంగా ముక్త్యాలలోని 41 మంది మహిళలకు జగనన్న కాలనీలోని ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను మండల సచివాలయ కన్వీనర్ సయ్యద్ షాబుద్దిన్ సోమవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మంచికి, అభివృద్ధికి ఓటేయాలని గ్రామస్తులను కోరారు. కార్యదర్శి నరసింహారావు, వీఆర్వో సులేమాన్, నాయకులు దాది రామబ్రహ్మం, చింతలపూడి వెంకట నర్సయ్య, శంకరనాయక్, యంత్రాతి రవి పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం



వలంటీర్‌ను అవార్డుతో సత్కరిస్తున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థను అమలుచేయడం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించారని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కొనియాడారు. స్థానిక మార్కెట్ యార్డులో సోమవారం రాత్రి జగ్గయ్యపేట పట్టణ వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని 300 మంది వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న అవార్డులకు అందజేసి ఘనంగా సన్మానించారు. ఉదయభాను మాట్లాడుతూ మనరాష్ట్రంలోని సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలవడంతో ఆయా రాష్ట్రాల ప్రతినిధులు ఇక్కడికి వచ్చి ఈ వ్యవస్థల అమలు తీరును పరిశీలిస్తున్నారని వివరించారు. మున్సిపల్ చైర్మన్ ఆర్. రాఘవేంద్ర, ఏఎంసీ చైర్మన్ బ్రహ్మం, హఫీజున్నీసా ఫిరోజ్, నాగమల్లేశ్వరరావు, ఆకుల శ్రీకాంత్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ

రూ.కోటికిపైగా విలువైన స్థలం అందజేత



స్థలాల నంబర్లు కేటాయించిన టోకెన్లను అందజేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: నందిగామలోని ఆయా యూనియన్లు, కులసంఘాల కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి స్థలం కేటాయింపుతోపాటు ఆర్థికసహకారం అందిస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ తెలిపారు. స్థానిక ఆర్ఎస్ గార్డెన్స్‌లో ఆయా కులసంఘాలు, యూనియన్ నాయకులతో సోమవారం ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రామన్నపేటలో రోడ్డులో సొంత నిధులు వెచ్చించి స్థానిక రజక, నాయీ బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి కులసంఘాలతోపాటు ఫోటోగ్రాఫర్స్, ఎలక్ట్రికల్, ఆటోమొబైల్ మెకానిక్, ఆర్ఎంపీ, కార్పెంటర్స్ అసోసియేషన్లకు ఒక్కొక్క సంఘానికి 4.5సెంట్ల చొప్పున మొత్తం 40.5సెంట్లను కేటాయిస్తూ నాయకులకు స్థలాల టోకెన్లను ఎమ్మెల్సీ అందజేశారు. కమ్యూనిటీహాళ్ల నిర్మాణానికి రూ.లక్ష చొప్పున అందజేస్తానని వివరించారు. సుమారు రూ.కోటి విలువ గల స్థలాన్ని అందజేసిన ఎమ్మెల్సీ అరుణకుమార్‌ను ఆయా సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, బొల్లినేని శ్రీనివాసరావు, చిరుమామిళ్ల చైతన్యకుమార్, వీసం దుర్గారావు, అంగడాల పూర్ణచంద్రరావు, ఆయా కులసంఘాల నాయకులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ రాఘవేంద్ర, హాజరైన కౌన్సిలర్లు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగునకు శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో సోమవారం చైర్మన్ రాఘవేంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. పారిశుద్ధ్యం, కుక్కల బెడద, మంచినీరు సరఫరా తదితర సమస్యలను కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యల పరిష్కారానికి వెంటన తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మోటార్ల మరమ్మతులు, మంచినీటి పైపులైన్ల లీకేజీలను అధికారులు పట్టించుకోవడం లేదని ప్రశ్నించగా, చైర్మన్ డీఈఈ శివకోటేశ్వరరావు వివరణ కోరారు. 15ఆర్థికసంఘం నిధులతో కొత్తమోటార్ల కొనుగోలుకు ప్రతిపాదనలు పెట్టినట్లు డీఈఈ వివరించగా, వారంరోజుల్లో పైపులైన్ల లీకేజీలు సరిచేస్తామని ఏఈ హనుమంతరావు సమాధానమిచ్చారు. అనంతరం చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ధనంబోడు, విద్యానగర్‌కు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఆయావార్డుల్లో పర్యటిస్తూ పారిశుధ్య సమస్య లేకుండా చూసేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌కు సూచించారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, నూకల సాంబ, పందుల రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య తదితరులు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వర్క్ ఆర్డర్లు పొంది పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లపై చర్యలకు డిమాండ్ చేశారు. ఈ విషయంపై చైర్మన్ స్పందిస్తూ ఆయా టెండర్లు రద్దుచేసి, తిరిగి టెండర్లు పిలవాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కౌన్సిలర్లు వెంకట్, గీతారాణి, అలేఖ్య, కర్ల శాంతకుమారి తదితరులు పలు సమస్యలను ప్రస్తావించగా, ఆయా సమస్యలను పరిష్కరిస్తామని చైర్మన్ సమాధానమిచ్చారు. అనంతరం ఏజెండాలోని 119 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వైస్ చైర్మన్ హఫీజున్నీసా, కమిషనర్ నాగమల్లేశ్వరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంగమేశ్వరుడికి రూ.10.93 లక్షల ఆదాయం



నందిగామ: మహాశివరాత్రిని పురస్కరించుకుని దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి ఆలయానికి రూ.10,92,983 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో భూపాల్ తెలిపారు. ఆలయంలోని హుండీలను సోమవారం లెక్కించారు. హుండీ కానుకల ద్వారా రూ.4,45,084, పూజా టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.4,71,560, కల్యాణం కానుకల ద్వారా రూ.67,839, లడ్డూ ప్రసాదం విక్రయం ద్వారా రూ.75,500 వేలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు వేలం ద్వారా రూ,33,000 ఆదాయం వచ్చినట్లు వివరించారు.

రూ.1.43 కోట్లతో పార్క్, సచివాలయం నిర్మాణం

నేడు ప్రారంభించనున్న ఎంపీ, ఎమ్మెల్యే



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పార్కు

పెనుగంచిప్రోలు: పవిత్ర పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు గ్రామసుందరీకరణ, అభివృద్ధే తమ లక్ష్యమని సర్పంచి వేల్పుల పద్మకుమారి తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నెడ్‌క్యాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్‌తో కలిసి సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పద్మకుమారి మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారు రూ.30 కోట్లతో పెనుగంచిప్రోలులో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో రూ.కోటితో పార్కు నిర్మాణం, రూ.43లక్షలతో సచివాలయం, సీసీరోడ్లు నిర్మించగా ఆయా అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎంపీ కేశినేని నాని మంగళవారం ఉదయం పదిగంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.2.18కోట్లతో చేపట్టే జలజీవన్ మిషన్ పనులకు కూడా వారు శంకుస్థాపన చేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి కె.శ్యామ్ పాల్గొన్నారు.

ముక్తేశ్వరుని ఊరేగింపు

ముక్త్యాల(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసియున్న భవానీ ముక్తేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ముక్తేశ్వరుని పవళింపు సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణ ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. అర్చకరులు వారణాసి సాంబశివరావు, జొన్నాబొట్ల కిషోర్ శర్మ, తూమాటి లక్ష్మీ నరసింహాచార్యులు, మద్దిరాల ప్రేమ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో జయప్రకాష్‌బాబు, కేసీపీ ప్రతినిధి రాంప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నందిగామ అభివృద్ధికి తీర్మానాలు

నందిగామ: పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఓర్సు లక్ష్మి అన్నారు. బడ్జెట్ పరిపాలన ఆమోదానికి సంబంధించి సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సాధారణ సమావేశం జరిగింది. చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పరిపాలన, ఇంజినీరింగ్ , ప్రజారోగ్య , పట్టణ ప్రణాళిక విభాగాలకు సంబంధించిన అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. పట్టణాభివృద్ధికి కృషిచేస్తున్నటున్నట్లు వివరించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె. హేమమాలిని , వైస్‌చైర్మన్ పాకాలపాటి కృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో చక్కటి ఆరోగ్యం

వత్సవాయి : చిరుధాన్యాల వినియోగంతో తల్లిబిడ్డ ఆరోగ్యకరంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బీబీజాన్ సూచించారు. పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా సోమవారం వత్సవాయిలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహారపదార్థాలను ప్రదర్శనగా ఉంచి, అనంతరం పంచిపెట్టారు.

కంచికచర్లలో..

పరిటాల(కంచికచర్ల): మండలంలోని పరిటాల అంగనవాడీ కేంద్రంలో సోమవారం పౌష్టికాహార పక్షోత్సవాన్ని నిర్వహించారు.సీడీపీఓ విద్యాల భాగ్యరేణుక మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం ప్రాధాన్యతను గుర్తించి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ తారాబీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో మారిన ఊర్లు



చందర్లపాడు(నందిగామ టౌన్): ముప్పాళ్లలో రూ.17.50లక్షలతో గురుకుల పాఠశాలలో నిర్మించిన సిమెంట్‌రోడ్డు, తుర్లపాడులో రూ.26లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ సోమవారం ప్రారంభించారు. తుర్లపాడులో రూ.5లక్షలతో చేపట్టిన డ్రైనేజీపనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ముఖచిత్రాలు మారిన ఊర్లను ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీపీ గుడేటి నాగమల్లేశ్వరి, జెడ్పీటీసీ ముక్కపాటి నరసింహారావు, కందుల నాగేశ్వరరావు, వెలగపూడి వెంకటేశ్వరరావు, వైఎస్ఎన్ ప్రసాద్, నరసింహారావు, నల్లాని సాయి, అయ్యన్న పాల్గొన్నారు.

లింగాలపాడులో..

నందిగామ మండలంలోని లింగాలపాడులో రూ.43లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ ఆదివారం రాత్రి ప్రారంభించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్, ఎన్టీఆర్, వంగవీటి రంగాల విగ్రహాలను ఆవిష్కరించారు. సర్పంచి బొల్లినేని పద్మజ శ్రీనివాస్ సొంతనిధులతో నిర్మించిన పార్కు, జెడ్పీ నిధులు రూ.5లక్షలతో నిర్మించిన సీసీ డ్రైయిన్‌ను ప్రారంభించారు. పైపులైన్ పనులకు శంకుస్థాపన చేశారు. శివారు గ్రామం లచ్చపాలెంలో రూ.4లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన చేశారు.

రూ.2.16కోట్లతో అభివృద్ధి పనులు

నందిగామ టౌన్: మండలంలోని పెద్దవరంలో రూ.22లక్షలతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లీనిక్, రూ.29లక్షలతో వాటర్ ట్యాంక్, సంప్, చెరువుకొమ్ముపాలెం రూ.17.67లక్షలతో బల్క్ మిల్క్ సెంటర్, రూ.23.94లక్షలతో రైతుభరోసా కేంద్రాన్ని ఎమ్మెల్సీ అరుణకుమార్ ఆదివారం రాత్రి ఆయన ప్రారంభించారు. రూ.4లక్షలతో గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను ఆధునీకరించడంతోపాటు రూ.10లక్షలతో పాఠశాల అదనపు భవనాలను నిర్మించినట్లు వివరించారు. పెద్దవరం, చెరువు కొమ్ముపాలెంలో రూ.80లక్షలతో రెండు ఎస్సీ కమ్యూనిటీ హాళ్లు, పాతబెల్లంకొండవారిపాలెంలో రూ.30లక్షలతో చేపడుతున్న ఇంటింటికీ కుళాయి కనెక్షన్ పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన చేశారు. మంగునూరు కొండారెడ్డి, ఎంపీపీ ఆకుల రంగా, దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మంచాల చంద్రశేఖర్, సర్పంచి బాణవత్ చిన్నదేవిలి, ఉప సర్పంచి మంగునూరు సుబ్బారెడ్డి, సింగంశెట్టి నాగేశ్వరరావు, గుగులోతు చిలకమ్మ, మేరుగ రామకోటిరెడ్డి, నాయకులు మేరుగ వెంకటరెడ్డి, నెలకుదిటి శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.





